రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ఉమ్మడి నల్లగొండ ప్రాంతానికి బునాధిగాని కాల్వ,ధర్మారెడ్డి,పిలయిపల్లి కాల్వల కోసం నిధులు కేటాయించినందుకు ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య చేతులు జోడించి ఆలేరు,భువనగిరి నియోజకవర్గం,పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం తో పాటు మా ఆలేరు నియోజకవర్గానికి జల దాత అన్నారు.గత కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా మా ప్రాంతానికి నీళ్లు రావాల్సి ఉన్న గత ప్రభుత్వ నిర్లక్ష్యం తో నీళ్లు తీసుకొని రాలేదన్నారు. భారీ వర్షాలకు,ఖమ్మం,నల్లగొండ నీళ్లతో కొట్టుకొని పోయిన మా ప్రాంతానికి నీరు రాలేదన్నారు. తపాసుపల్లి, నవాబ్ పేట రిజర్వాయర్, కొండపోచమ్మ రిజర్వాయర్, మల్లన్నసాగర్ నుండి నీళ్ళు వదిలి ఆలేరు నియోజకవర్గంలో 100 చెరువులను ఉత్తమ్ కుమార్ రెడ్డి సస్యశ్యామలం చేశారన్నారు.

శాశ్వతంగా సస్యశ్యామలంగా ఉండాలంటే గంధమల్ల ప్రాజెక్టు ను నిర్మాణం చేస్తే నియోజకవర్గంలో ఎనిమిది మండలాలతోపాటు,,తుంగతుర్తి, మోత్కురు వరకు ఈ నీటి ద్వారా అన్ని చెరువుల నుండి సస్యశ్యామలంగా ఉంటుందన్నారు.మన ప్రజల ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం,ఇరిగేషన్ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో గంధమల్ల ప్రాజెక్టును నిర్మాణం చేయాలని కోరుకుంటునమన్నారు.

మిగిలిపోయిన కాల్వలను పూర్తి చేయడం తో పాటు ఎనిమిది కిలోమీటర్ల మేరకు వరకు కాల్వ తొవ్వడంతో 12 చెరువులు నిండుతాయన్నారు. ఏనుకపడ్డ రాజపేట మండలం తో పాటు పలు మండలాలకు జల కల వస్తుందన్నారు. ఎండాకాలంలో కూడా గోదావరీ జలాలతో మా చెరువులు నింపినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి మరోసారి ఆలేరు నియోజకవర్గ ప్రజల పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అమిత్ షాను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి

అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ...

మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

మక్తల్ డిసెంబర్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం, ఇతర ఎమ్మెల్యేలలతో కలిసి నిరసన చేపట్టారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే అమిత్ షా కేంద్ర మంత్రి అయ్యారని గుర్తు చేశారు. అమిత్ షా ను తప్పించాలని డిమాండ్ చేస్తే బీజేపీ ఎంపీలు చేసిన తోపులాటతో లోక్ సభలో ప్రతి పక్ష నేత, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోకాలికి గాయం అయిందని వాపోయారు. అమిత్ షాపై చర్యలు తీసుకునే వరకు తాము నిరసన బాట పడతామని హెచ్చరించారు.

ఆల్ ఇండియా పోలీస్ కోకో ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన కానిస్టేబుల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల : జిల్లా ఆర్మ్డ్ రిజర్వుడు విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తుడి మల్లేశం ఆగస్టు 18 న జరిగిన తెలంగాణ పోలీస్ కోకో సెలక్షన్ విభాగంలో జగిత్యాల జిల్లా పోలీసు శాఖ తరపున పాల్గొని పంజాబ్ రాష్ట్రంలో జరిగే ఆలిండియా కోకో పోలీస్ క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. తెలంగాణ పోలీస్ శాఖ నుండి కోకో విభాగంలో ఆల్ ఇండియా పోలీస్ క్రీడలకు ఎంపికైనందుకు మల్లేశం ను ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల జిల్లా : జగిత్యాల నియోజకవర్గంకు మంజూరైన ఈజీస్ నిదుల పనుల పురోగతి పై చర్చ.. జగిత్యాల నియోజకవర్గంలో శిధిలావస్థలో ఉన్న వెటర్నరీ ఆసుపత్రి పునః నిర్మాణం.. ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు,వంట గది,ప్రహరి గోడ నిర్మాణం మౌలిక సదుపాయాలు. గ్రామ పంచాయతీ నూతన భవనాలు పురోగతి పై చర్చ, జగిత్యాల నియోజకవర్గం మంజూరైన నిదులు, కేటాయింపు పై అధికారులతో చర్చించిన ఎమ్మేల్యే. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రఘువరన్,జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్, ఏ పి డి మదన్ మోహన్, డి ఈ ఓ రాము నాయక్,పి అర్ డి ఈ మిలింద్,ఏఈలు,అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపిన పోలీస్ అధికారి ఎస్సై పబ్బ కిరణ్

జగిత్యాల జిల్లా : విద్యార్థులు ప్రాథమిక దశ నుండే క్రీడల వైపు ఆకర్షితులు కావాలనే మంచి ఉద్దేశంతో మల్లాపూర్ మండలం వేంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తన తండ్రి కీ.శే పబ్బ నారాయణ గౌడ్ రిటైర్డ్ హెడ్మాస్టర్ చెన్నూరు. గారి జ్ఞాపకార్థం మెట్ పల్లి ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ 10,000/- విలువ కలిగిన క్రీడా వస్తువులని విద్యార్థులకు అందజేశారు. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ ని గ్రామస్తులు,పలువురు అభినందించారు.

పెద్దాపూర్ గురుకుల పాఠశాల సందర్శన కార్యక్రమానికి వెళ్తున్న కోరుట్ల మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

జగిత్యాల్, వాయిస్ టుడే ప్రతినిధి : జగిత్యాల జిల్లామెట్ పల్లి పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను గురువారం పరామర్శించిన జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మెట్ పల్లి పట్టణానికి చెందిన విద్యార్థి అఖిల్,సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థి యశ్విథ్ లు పాము కాటుకు గురై కోరుట్ల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలియజేశారు సంవత్సర ప్రజా పాలన అని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు సంవత్సరం పూర్తవుతున్న విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైన విద్యాశాఖకు మంత్రిని కేటాయించి గురుకుల పాఠశాలలపై ద్రుష్టి పెట్టాలని తెలిపారు.

అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు వెనక్కితీసుకోవాలి

ప్రపంచ గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్

చేవెళ్ల...డిసెంబర్ 19(వాయిస్ టుడే)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని, అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని, డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నావని తెలిపారు. ఆ మహానుభావులు పేట్టిన బిక్షాన్ని మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో దళితుల సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

బోరు మోటార్లు, విడి భాగాలు, ఎలక్ట్రికల్ మెటీరియల్ దొంగతనముగా అమ్ముకున్న వారిపై చర్య తీసుకోవాలి

కమీషనర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్లు

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 19: కామారెడ్డి మున్సిపల్ పరిధిలో గల M.B.R., ఎల్లమ్మ సంప్, గడి వాటర్ ట్యాంక్ మరియు బుర్ర మత్తడి ప్రదేశాలలో ఉన్నటువంటి మోటార్ లు, పంప్ లు (కొత్తవి మరియు పాతవి), కాపర్ వైండింగ్ వైర్, జి.ఐ. పైప్ లు, (బ్రాస్) స్లయిస్ వాల్స్, బోర్ కేబుల్ వైర్ లు, ఓల్డ్ స్ట్రీట్ లైట్ డోమ్స్, మరియు నీటి సరఫరా మరియు ఎలక్ట్రికల్ సంబందించిన లక్షల రూపాయల విలువ చేసే కొత్త మరియు పాత విడిభాగాలు మునిసిపల్ కి చెందిన 12 ట్రాక్టర్ లలో న్యూ ఫిల్టర్ బెడ్ వద్దకు చేర్చి దొంగతనముగా ఎత్తు కెల్లి అమ్ముకున్నారు అని 8వ వార్డు కౌన్సిలర్ నిట్టు కృష్ణ మోహన్ రావు, 44వ వార్డు కౌన్సిలర్ ముప్పారపు అపర్ణఆనంద్, 27వ వార్డు కౌన్సిలర్ మదాం ప్రముఖ నవీన్ లు కమీషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది . ఇట్టి మెటీరియల్ లారీలో మరియు బొలెరో వాహనములో తరలించడం జరిగింది. పైన తెలిపిన నాలుగు ప్రదేశాల నుండి ఇంత పెద్ద మొత్తంలో మున్సిపల్ సామాగ్రి ఎవరెవరు తరలించారు, ఎవరి ఆదేశాలతో తరలించారు, పైన తెలిపిన లక్షల రూపాయల మునిసిపల్ సామాగ్రిని తరలించడానికి ఏ ఏ అధికారులు ఆదేశించారు, ఏ ఏ వాటర్ వర్క్ ఇంఛార్జ్ లు పాల్గొన్నారు, వారిపై చట్టరీత్యా కఠినమైన చర్య తీసుకొని దొంగతనముగా తరలించిన సామాగ్రిని రికవరీ చేయాలని , ఇట్టి విషయంలో పూర్తి స్థాయి విచారణ జరిపి దోషులను శిక్షించడానికి పోలీసులకు ఫిర్యాదు చేయాలని కమీషనర్ ను కోరుతూ కౌన్సిలర్ లు ఫిర్యాదు చేయడం జరిగింది.

శ్రీ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పాలాభిషేకం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యుగపురుషుడు తెలుగు వారి ఆత్మ గౌరవదీపిక తెలంగాణ ప్రాంతంలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణ ప్రజల స్వాతంత్రాన్ని కాపాడిన వ్యక్తి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహనీయుడు అన్నార్తులకు రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చి ఆకలి తీర్చిన దేవుడు సినీ పరిశ్రమలో వజ్రోత్సవ వేడుకకు మూల పురుషుడు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచ నరదిక్కుల చాటిన మహా నాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు ఘాటును తీసివేసి అసెంబ్లీ నిర్మించాలని మునుగోడు ఎమ్మెల్యే, ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ కండువా మెడలో వేసుకొని తెలుగుదేశం పార్టీ మద్దతుతో గెలిచినటువంటి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్టీఆర్ ఘాట్ స్థానంలో అసెంబ్లీ నిర్మించాలని అనడం తన అవివేకానికి నిదర్శనమని తెలుగు దేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రేగుబాల నరసయ్య తెలియజేశారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వేకలకు నిరసనగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చూసి ఓర్వలేక అవాక్కులు చివాకులు పేలుతున్నారని ఇకముందు ఎన్టీఆర్ ఘాటు విషయంలో గానీ తెలుగుదేశం పార్టీ విషయంలో గానీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు తక్షణమే రాజగోపాల్ రెడ్డి గారు క్షమాపణ చెప్పాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్ మోట కొండూరు మండల పార్టీ కార్యదర్శి గడ్డం అంజయ్య గౌడ్ నాయకులు రాజాసింగ్ నాగరాజు హరీష్ తదితరులు పాల్గొన్నారు

విశ్వ కళ్యాణి భావన ప్రారంభోత్సవం

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని కల్లూర్ గ్రామ సమీపంలో గల విశ్వ కళ్యాణి భవన ప్రారంభోత్సవం మరియు బ్రహ్మ కుమారి చారిటీస్ వారి సిల్వర్ జూబ్లీ (25 సంవత్సరల) వేడుకలో పాల్గొన్న జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు... ఈ కార్యక్రమంలో మాది జెడ్పిటిసి దారిశేట్టి రాజేష్, కల్లూర్ మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, వ్యాపారవేత్తలు,లయన్ క్లబ్ నెంబర్, తెలంగాణ రాష్ట్ర విభిన బి.కె ప్రతినిధులు సైనిక పట్టణ రాజయోగ అభ్యాస సభ్యులు పట్టణవాస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గౌ. కులదీప్ అక్కయ్య, వాయభేదం లేకుండా ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడి గురి అవుతున్న తరుణంలో రాజయోగ సాధనకు ఈ భవనమని వర్గాల ప్రజలకు అందరికీ లాభదాయకంగా ఉంటుందని సాదిన తో చెడు వ్యసనాలకు దూరమై సుఖ శాంతి మాయ జీవితం జీవించ వద్దని పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..... వర్తమాన సమయంలో మీరు చేస్తున్న సేవలు అభినందననీయమని కొనియాడారు. అదేవిధంగా మీరు సమాజ పరివర్తనలో చేస్తున్న కృషి, జాగాం దీక్ష గురి కార్యక్రమాలు సమాజాన్ని మంచి మార్పు వైపు తీసుకు వెళుతున్నాయని వేరే ప్రతీ కార్యక్రమంలో తోడ్పోతాయని హామీ ఇచ్చారు.

రామరాజ్య స్థాపనికి ఈ రాజయోగ విధానమే రాజ్య పడుతుందని తెలిపారు. కోరుట్ల స్థానిక తంబాలకులు బికే రాజేశ్వరి, ఆత్రేయ ఈ కార్యక్రమం విజయవంతమైనందుకు తెలంగాణ నలుమూలల నుండి విచ్చేసిన ప్రజాప్రతినిధులు పట్టణ ప్రజలు మీడియా ప్రతినిధులు నాయకులు వ్యాపారవేతలు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ పట్టణం ఆదర్శంగా రూపదిద్దుకోవడానికి అహర్నిశాలు కృషి చేస్తాయని తెలియజేశారు.